మహంకాళికి ఎమ్మెల్యే తలసాని ప్రత్యేక పూజలు

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు సోమవారం సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ పెండ్లిరోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. – బేగంపేట్

రాజ్యాంగ పరిరక్షణలో బీజేపీని ఓడించాలి

మాల ప్రజా సంఘాల జేఏసీ

బన్సీలాల్‌పేట్, మే 6: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే బీజేపీని ఓడించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బోయిగూడ జైనగర్ కాలనీలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తమకు 400 సీట్లు వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు చేస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటన చేశారని చెప్పారు. దీంతో దేశంలోని పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, తాము దళిత బస్తీలకు వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. సమావేశంలో జేఏసీ సహా చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజీ రమేశ్, మన్నె శ్రీధర్‌రావు, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.రమేశ్, పార్సి మహేశ్, కృష్ణ, ఐ.చిరంజీవి, వేద ప్రకాశ్ యాదవ్, సతీశ్, నస్రీన్, శంకర్, రాజేందర్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

బేగంపేట్ మే 6: ఈ నెల 13న జరగనున్న ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి సోమవారం నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలకు సూచించారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లడిగే హక్కే లేదు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌తోనే సమస్యల పరిష్కారం: నివేదిత
- కంటోన్మెంట్ నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారం

మారేడ్‌పల్లి, మే 6: కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కంటోన్మెంట్ నాలుగో వార్డు లోని పికెట్ లక్ష్మినగర్ బస్తీలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజల్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఐదు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ప్రజలను మోసం చేసి తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు విశేష స్పందన వస్తుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ఎన్నికల ప్రచారంలో పికెట్ లక్ష్మీనగర్ బస్తీలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, తదితరులు.



నాలుగో వార్డులో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి. నివేదితను ఆశీర్వదిస్తున్న ఓ వృద్ధురాలు

బీఆర్ఎస్‌తోనే సమస్యల పరిష్కారం

కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత

సమస్యలు ఎలాంటివైనా బీఆర్ఎస్‌తోనే పరిష్కారం అవుతాయని బీఆర్ఎస్ అభ్యర్థి జి.నివేదిత అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే కంటోన్మెంట్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులందరికి చేరడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో దివంగత ఎమ్మెల్యే సాయన్న బిడ్డగా మీ ముందుకు వచ్చానని తనను ప్రజలంతా ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, వినోద్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ బస్తీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, తదితరులు

లక్ష్మీనగర్ బస్తీలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి.నివేదిత, తదితరులు

కాకాగూడ బస్తీలో ఏర్పాటు చేసిన మన బస్తీ–మన నివేదిత సాయన్న కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

ఉప ఎన్నికలో నివేదితకు తిరుగులేదు

- ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి
- ఐదో వార్డులో 'మన బస్తీ - మన నివేదిత సాయన్న' కార్యక్రమం

మారేడ్‌పల్లి, మే 6: కంటోన్మెంట్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి జి.నివేదితకు తిరుగులేదని, భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఐదో వార్డులోని కాకాగూడ బస్తీలో 'మన బస్తీ–మన నివేదితా సాయన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంతంలో 30 ఏండ్ల నుంచి దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, ఇక్కడి ప్రజలకు సంక్షేమంతో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల ఎమ్మెల్యే సాయన్న, ఆయన కుమార్తె ఎమ్మెల్యే లాస్యనందిత మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆ కుటుంబం నుంచే మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చి బరిలో నిలపడం జరిగిందన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటోన్మెంట్ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రాంతం, ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను గెలిపించాలని సూచించారు. అనంతరం అభ్యర్థి జి.నివేదిత మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందిందని, ప్రధానంగా ఉచిత మంచినీటి పథకం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు తదితర పథకాలతో అర్హులైన లబ్ధిదారులందరికి లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలంతా తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బొల్లారం: వృద్ధురాలుకు కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

ఏడో వార్డు పరిధిలోని చిన్న కమేళా బస్తీలో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యామ్ కుమార్

ఈవీఎం, వీవీ పాట్ కమిషనింగ్ పనుల పరిశీలన

సికింద్రాబాద్, మే 6: సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మంట్ పరిధిలో జరుగుతున్న ఈవీఎం, వీవీ పాట్ కమిషనింగ్ పనులను సికింద్రాబాద్ నియోజకవర్గం సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎస్.ఎల్లా రెడ్డి, డి.సుభాష్‌రావుల పరిధిలో కొనసాగుతున్న అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఈవీఎంఐ మిషన్‌ల కమిషనింగ్ పని తీరును ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని డీఆర్‌సీ సెంటర్ ఉస్మానియా యూనివర్శిటీలోని ప్రొఫెసర్ జి.రామిరెడ్డి డిస్టేన్స్ ఎడ్యూకేషన్ సెంటర్‌లో కొనసాగుతున్న ఈవీఎం, వీవీపాట్ కమిషనింగ్ తీరు తెన్నులను ఆర్ఓ పరిశీలించారు. ఎన్నికల్లో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అనంతరం ఈవీఎం, వీవీ పాట్‌ల స్ట్రాంగ్ రూమ్‌లను ఆర్ఓ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్వర్ణలత, నటరాజ్, సెక్షన్ ఇన్‌చార్జి కే.భూజేందర్ బాబు పాల్గొన్నారు.

డీఎన్ఎం కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ అమరిక

అమీర్‌పేట్, మే 6: అధిక విద్యుత్ వినియోగంతో భారంగా మారిన డీఎన్ఎం కాలనీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో అధికారులు కొత్త దానిని అమర్చారు. రెండు రోజుల క్రితం కాలనీలో పలు ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులతో ధ్వంసమయ్యాయి. దీంతో కాలనీ నివాసితులు తక్షణమే అదనపు సామర్థ్యంతో కూడిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను నెలకొల్పాలంటూ చేసిన డిమాండ్‌ను అధికారులు అంగీకరిస్తూ వెంటనే కొత్త దానిని ఏర్పాటు చేశారు. 315 కేవీఏ స్థానంలో 500 కేవీఏ సామర్థ్యంతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సమకూర్చారు. ఈ మేరకు సనత్‌నగర్ ఏఈ శేఖర్ తన సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం ట్రాన్స్‌ఫార్మర్ పని తీరును పరిశీలించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో మెరుగుపడ్డ విద్యుత్ సరఫరా విషయమై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం

కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని బొల్లారం డౌటన్ బజార్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్‌కు మద్దతుగా సోమవారం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, సీనియర్ నాయకుడు నరసింహన్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంజీ వరెడ్డి, అరవింద్, బాలరాజు, రషీద్ పాల్గొన్నారు. – బొల్లారం

గృహిణి అదృశ్యం

షహీన్ (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, మే 6: భర్తతో గొడవపడి పిల్లలను ఇంట్లోనే వదిలేసి గృహిణి ఎక్కడికో వెళ్లిపోయిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం, మాణికేశ్వరీనగర్‌లో నివాసముండే మహమ్మద్ షరీపుద్దీన్ వాషింగ్ మెషిన్ టెక్నిషియన్ ఉద్యోగం చేస్తూ జీవనం గడుపుతున్నాడు. అతడికి షహీన్ (28)తో 2014లో వివాహమైంది. వారికి ముగ్గురు పిల్లలు. యథావిధిగా ఈ నెల 3న షరీపుద్దీన్ ఉద్యోగానికి వెళ్లాడు. రాత్రి 11.40 గంటల సమయంలో తిరిగిరాగా, అప్పటికి షహీన్ ఎవరితోనే ఫోన్‌లో మాట్లాడుతోంది. ఎవరితో మాట్లాడుతున్నావని షహీన్‌ను ప్రశ్నించినప్పటికీ, ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతలో అదే బస్తీలో ఉండే షరీపుద్దీన్ తల్లి రజియా సుల్తానా అక్కడికి వచ్చి వారితో మాట్లాడింది. రజియా తిరిగి వెళ్తుండగా ఆమె వెంటే షరీపుద్దీన్ వెళ్లాడు. ఆ సమయంలో షహీన్‌తో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. ఉదయం ఏడున్నర గంటల సమయంలో షరీపుద్దీన్ తన ఇంటికి రాగా, షహీన్ కనిపించలేదు. పిల్లలను అడిగినప్పటికీ, వారే మీ చెప్పలేదు. షహీన్ ఎనిమిదిన్నర గంటల సమయంలో రజియాకు ఫోన్ చేసి తన కోసం వెతకకూడదని చెప్పింది. దీంతో షరీపుద్దీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

ప్రభుత్వ వైద్యులపై దాడిని ఖండిస్తున్నాం

బన్సీలాల్‌పేట్: కోరుట్లలో ప్రభుత్వ దవాఖాన వైద్యుడిపై హత్యాయత్నం దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం, గాంధీ దవాఖాన యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్ అన్నారు. ఆయన కార్యదర్శి డాక్టర్ పి.అబ్బయ్య, కోశాధికారి డాక్టర్ టి.రవి, సభ్యుడు డాక్టర్ ఆవుల మురళీధర్‌లతో కలసి సోమవారం మీడియాతో మాట్లాడారు. పోలీసుల ఎదురుగానే దుండగుడు ఈ అఘాయిత్యానికి పాల్పడినా అతడిపై ఎలాంటి చర్య తీసుకోలేదని, పైశాచిక మనస్తత్వం కలిగిన అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్‌దే గెలుపు

బీఆర్ఎస్ సనత్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జి బి.వెంకట్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్/బేగంపేట్/ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట/సికింద్రాబాద్, మే 6: కార్యకర్తలు మరో వారం రోజులు కష్టపడితే సికింద్రాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని బీఆర్ఎస్ సనత్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జి బి.వెంకట్‌రెడ్డి అన్నారు. పద్మారావునగర్‌లోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో పోలింగ్ బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నదని, ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసిన మోసాలను వివరించాలన్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రలు, కేటీఆర్ రోడ్ షోలు విజయవంతం అయ్యాయని, అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు నమ్మి మోసపోయామని ప్రజలు గుర్తించారని, బీజేపీ ఎంపిగా పని చేసిన కిషన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని బస్తీల్లో ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ లెక్కన సికింద్రాబాద్ ఎంపీగా టి.పద్మారావు భారీ మెజారిటితో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, సీనియర్ నాయకులు ఏసూరి మహేశ్, టి.వెంకటరమణ, బి.శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెలశ్రీను, కుశాల్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



పద్మారావునగర్‌లో బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి బి.వెంకట్‌రెడ్డి

పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి ఓటర్లను కోరారు. బేగంపేట్ డివిజన్‌లోని పాటిగడ్డ, ఎంబీటీ నగర్, వికార్‌నగర్ ప్రాంతాలలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పద్మారావుకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేశ్వరి మాట్లాడుతూ, కేంద్రమంత్రిగా బీజేపీ ఎంపీ అభ్యర్థి ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావును గెలిపిస్తే తగిన అభివృద్ధి సాధ్యమతుందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, నసీంభాను తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట, మెట్టుగూడల్లో

బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి శాంతినగర్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్, వాటర్ ట్యాంక్, శేషాపహాడ్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, మనోహర్, పొన్నాల రాజు, మహ్మద్, అమర్, గీత దయాకర్, నర్సింగ్ పాల్గొన్నారు.

మెట్టుగూడలో..

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు లక్ష్యంగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతా రమేష్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం సాయంత్రం మెట్టుగూడ ఆయిల్ డిపో రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో గడపగడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పజ్జన్న ప్రచారంలో దూసుకుపోతుంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రం ప్రజల్లో ఎక్కడ కనిపించడం లేదని కార్పొరేటర్ రాసూరి సునీత ఎద్దేవా చేశారు.

బేగంపేట పాటిగడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి తదితరులు

బౌద్ధనగర్‌లో బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు బౌద్ధనగర్ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

పద్మారావు గౌడ్‌కు మద్దతుగా జోరుగా ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ ఇంటింటికీ ప్రచారం చేశారు. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ముందుగా ఎరుకల బస్తీ, సుభాష్ చంద్రబోస్ నగర్, ఏక్ నంబర్ గల్లీ, బసవ తారక నగర్ తదితర ప్రాంతాల్లో నాయకులతో కలిసి పాదయాత్రగా వెళ్ళి ఇంటింటి ప్రచారం చేశారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి పద్మారావు గౌడ్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బౌద్ధనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

శాంతినగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్

మెట్టుగూడలో మహిళకు కరపత్రాన్ని అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్

ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హేమ